ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13.04.2024 సమయం: 07 .05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ కు కేవలం 6 రోజులు సమయం ఉండడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.
2. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజ్యాంగాన్ని రద్దు చేయలేమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు.
3. ఈరోజు వైశాఖి, విషు, బిషుబ్, బహగ్ బిహు, పోయిలా, బైషాక్, వైశాఖాడి, పుత్తండు సంవత్సరాది పండగల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. అన్ని రంగాల్లో కాంట్రాక్టులు పొందిన కొంతమంది ధనిక పారిశ్రామికవేత్తల చుట్టూ మాత్రమే ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రీకృతమైందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.
5. ఇరాన్ తమ అగ్ర కమాండర్ల మరణానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ పై ఆకస్మిక దాడి చేస్తుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.

**PM MODI:**

లోక్ సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ కు కేవలం 6 రోజులు సమయం ఉండడంతో దేశంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది . వివిధ రాజకీయ పార్టీల నేతలు దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్‌లోని బార్మర్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాన మంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయమ మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు అబద్ధాలు చెబుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజ్యాంగాన్ని రద్దు చేయలేమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ దశాబ్దాలుగా ఎస్టీలు, ఎస్సీలపై వివక్ష చూపిందని , ఈరోజు రాజ్యాంగం పేరుతో అబద్ధాలు చెబుతోందని మోదీ

విమర్శించారు. ఎన్నికల్లో బాబా సాహెబ్  అంబేద్కర్  ను కాంగ్రెస్ ఓడించిందని , ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వకుండా , దేశంలో ఎమర్జెన్సీ విధించారని  విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం తమ ప్రభుత్వం హయాంలోనే ప్రారంభమైందన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే గత సంవత్సరాల్లో బాబా సాహెబ్ పంచప్రాన్  లు కూడా అభివృద్ధి చెందా యని అన్నారు. బార్మర్ బహిరంగ సభ తర్వాత , దౌసాలో రాష్ట్రంలో నే తన మొదటి రోడ్ షోను నరేంద్రమోదీ నిర్వహించారు.  నిన్న సాయంత్రం 5.15 గంటలకు దౌసాలోని గాంధీ తిరహా నుంచి రోడ్ షో ప్రారంభమై గుప్తేశ్వర్ సర్కిల్ వద్ద ముగిసింది.

**NSD**

**AMIT SHAH - ELECTION CAMPAIGNING**

తమిళనాడులో డిఎంకే, ఏఐడిఎంకే పార్టీలను తుడిచిపెట్టాలని బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఓటర్లకు పిలుపునిచ్చారు. మధురైలో నిన్న నిర్వహించిన రోడ్ షో ఆయన మాట్లాడుతూ... బిజెపి ఎల్లప్పుడు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రాచీన తమిళ భాషను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించే ఎన్డీఏ ప్రభుత్వం పట్ల తమిళనాడులో ప్రజలకున్న అభిమానం బిజెపికి ఓటు వేయాలనే ఉత్సాహం నింపిందని కూడా అమిత్ షా పేర్కొన్నారు.

**NSD**

**PREZ-MSG**

ఈరోజు వైశాఖి, విషు, బిషుబ్, బహగ్ బిహు, పోయిలా, బైసాక్, వైశాఖాడి, పుత్తండు సంవత్సరాది పండగల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగలను ప్రతి ఏడాది ఏప్రిల్ 13,14 తేదిలలో జరుపుకుంటారు. దేశ వ్యాప్తంగా రైతులు చేస్తున్న కఠిన శ్రమ పట్ల రాష్ట్రపతి ఒక సందేశంలో కృజ్ఞతలు తెలిపారు. ఈ పండగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నింపాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. కాగా, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈ సందర్భంగా ఒక సందేశమిస్తూ... భిన్నత్వంలో ఏకత్వం మన దేశ నాగరికత ప్రత్యేకతని పేర్కొన్నారు. మన దేశంలో ఈ పండగలను విభిన్న పేర్లతో జరుపుకోవడం దేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వ సౌందర్యానికి ప్రతీక అని అభివర్ణించారు.

**NSD**

**REV RAHUL - ELECTION CAMPAIGNING**

అన్ని రంగాల్లో కాంట్రాక్టులు పొందిన కొంతమంది ధనిక పారిశ్రామికవేత్తల చుట్టూ మాత్రమే ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్రీకృతమైందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. నిన్న తమిళనాడులోని తిరునెల్వేలిలో జరిగిన బహిరంగ సభలో ఆయన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈడీ, సీబీఐ, ఐటీలను ప్రయోగించి ప్రతిపక్షాలను బీజేపీ బెదిరిస్తోందని రాహుల్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని బ్యాంకు ఖాతాలను అకారణంగా స్తంభింపజేశారని అన్నారు. గత పదేళ్లుగా నిరుద్యోగ సమస్య సవాల్‌గా మారిందని , బిజెపి ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకూడదని నిర్ణయించుకున్నదని ఆయన ఆరోపించారు. పార్లమెంట్‌లో కొన్ని అంశాలను ప్రస్తావిస్తావించినందుకే తనను పార్లమెంటు నుంచి బయటకు పంపాలని టార్గెట్ చేసుకున్నారని రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, 30 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ గాంధి హామి ఇచ్చారు.

**NSD**

**CONGRESS CAMPAIGN-VIDARBHA**

కాగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల బహిరంగ సభ లలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఈరోజు భండారా-గోండియా లోక్‌సభ నియోజకవర్గంలో మహావికాస్ అఘాడీ అభ్యర్థి డాక్టర్ ప్రశాంత్ యాదవ్‌రావ్ పడోలే తరపున ప్రచారం చేయనున్నారు. రేపు నాగ్‌పూర్‌లోని చంబల్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. మొదటి దశ ఎన్నికల్లో , విదర్భలోని ఐదు లోక్‌సభ నియోజకవర్గాలైన నాగ్‌పూర్ , రామ్‌టెక్, భండారా-గోడియా, గడ్చిరోలి-చిమూర్, చంద్రపూర్‌లకు ఈనెల 19న పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాలన్నింటిలోనూ కాంగ్రెస్ , మహావికాస్ అఘాడీలు ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నాయి.

**NSD**

**STALIN - ELECTION CAMPAIGNING**

ప్రస్తుత లోక్ సభ ఎన్నికలు విభిన్న రాజకీయ సిద్ధాంతాలకు మధ్య రెండవ స్వాతంత్ర పోరాటమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. కొయంబత్తూర్ లో

ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలన, అవినీతిమయ పార్టీ అని బిజెపి చేస్తున్న ప్రచారాన్ని తప్పుపట్టారు. బిజెపి గత పదేళ్లుగా నిరుపయోగ పార్టీగా వ్యవహరించిందని విమర్శించారు. పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తల భారీ రుణాలను మాఫీ చేయడం ద్వారా, అవినీతిని నరేంద్రమోదీ చట్టబద్ధం చేశారని, 7 లక్షల కోట్ల రూపాయల కుంభకోణాన్ని కాగ్ ప్రశ్నించినప్పుడు ఆయన మౌనంగా ఉన్నారని, మోదీ ప్రభుత్వం తెచ్చిన ఎలక్టోరల్ బాండ్లను సుప్రీంకోర్టు ఆక్షేపించడం జరిగిందని స్టాలిన్ విమర్శించారు.

**NSD**

**US-ISRAEL-IRAN**

ఈ నెల ప్రారంభంలో ఇరాన్ కు చెందిన అగ్ర కమాండర్లను హతమార్చిన ఇజ్రాయెల్ వైమానిక దాడికి ఇరాన్ త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. విస్తృతమైన ప్రాంతీయ యుద్ధ భయాలు పెరుగుతున్న నేపధ్యంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడికి పాల్పడుతుందని అనుమానిస్తు అమెరికా అత్యంత అప్రమత్తం ప్రకటించింది. ఇజ్రాయెల్ రక్షణకు అమెరికా కట్టుబడి వుందని, ఈ విషయంలో ఇరాన్ ఎంతమాత్రం విజయం సాధించదని అధ్యక్షుడు బిడెన్ అన్నారు. ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉన్నందున ఇజ్రాయెల్‌లోని ప్రభుత్వ ఉద్యోగుల కోసం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ తో సహా అనేక ఇతర దేశాలు కొత్త ప్రయాణ మార్గదర్శకాలను జారీ చేశాయి. ఇలా ఉండగా, హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ లెబనాన్ నుండి ఇజ్రాయెల్ వైపు డజన్ల కొద్దీ రాకెట్లను ప్రయోగించింది. దాదాపు 40 క్షిపణులు , రెండు పేలుడు డ్రోన్‌లు పేల్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాల ప్రతినిధి తెలిపారు. ఈ పేలుళ్లలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు.

**NSD**

**MEA ADVISORY**

మధ్య ఆసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితి దృష్ట్యా భారతీయులు ఇరాన్ - ఇజ్రాయిల్ దేశాలకు ప్రయాణించవద్దని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పౌరులకు సూచన జారీ చేసింది. ప్రస్తుతం ఇరాన్ లేదా ఇజ్రాయిల్ దేశంలో నివసించేవారు అక్కడ భారత రాయబార కార్యాలయాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కూడా సూచించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకు ఆ రెండు దేశాలకు ప్రయాణాలు

జరపవద్దని ఆయా దేశాల్లో నివసించేవారు తమ భద్రత కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వీలైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది.

ఎన్.ఎస్.డి.

**MEA - MYANMAR**

మయన్మార్ లో భద్రతా పరిస్థితి పట్ల అప్రమత్తంగా వుండవలసిన అవసరం వుందని రఖినా రాష్ట్రంలో పరిస్థితి విషమిస్తోందని కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కొత్త ఢిల్లీలో నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ... మయన్మార్ కు వెళ్లే భారతీయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిత్వేలోని కాన్సలేట్ సిబ్బందిని యాంగాన్ కు తరలించినట్లు కూడా ఆయన తెలిపారు. స్విర్జలాండ్ నిర్వహించే ఉక్రెయిన్ మహాసభ గురించి జైస్వాల్ మాట్లాడుతూ... రష్యా, ఉక్రెయిన్ మధ్య ఘర్షణ పరిష్కారానికి చర్చలు, దౌత్య సమావేశాలు జరగడాన్ని భారత్ ప్రోత్సహిస్తుందని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

**NIA-ARREST**

బెంగుళూరులోని రామేశ్వరం కెఫే పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఇద్దరు నిందితులను అరెస్టు చేసింది. అబ్దుల్ మథిన్ అహ్మద్ తౌహాను, మోసావీర్ హుస్సేన్ సాజిబ్ అనే ఈ ఇద్దరు నిందితులను పశ్చిమ బెంగాల్ లోని తూర్పు మేదినీపూర్ జిల్లాలో అరెస్టు చేసినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ NIA నిన్న తెలియజేసింది.

ఎన్.ఎస్.డి.

**UGC-CUET RESULTS**

పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ కోసం కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గత రాత్రి ప్రకటించిం ది. CUET-PG ఫలితాలను ప్రకటించడానికి NTA కృషి చేస్తోందని UGC ఛైర్మన్ M జగదీష్ కుమార్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఈ స్కోర్‌లు దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలలో వివిధ PG ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి ఉపయోగపడతాయి.

**NSD**

**IPL:**

గత రాత్రి లక్నోలో జరిగిన ఐపీఎల్ క్రికెట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ , లక్నో సూపర్ జెయింట్ పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈరోజు మొహాలీలో రాత్రి 7.30 గంటలకు రాజస్థాన్ రాయల్‌స్‌తో, పంజాబ్ కింగ్స్ తలపడుతుంది.

**NSD**

**PRIME MINISTER**

Campaigning has picked up with 6 days left for the first phase of voting; Leaders of various political parties held back to back rallies across the country. Prime Minister and senior BJP leader Narendra Modi yesterday held on election meeting in Barmer in Rajasthan saying that the opposition parties are taking cover of lies in the name of the Constitution. He made it clear that the Constitution cannot be abolished under any circumstances. Mr. Modi said that Congress discriminated against STs and SCs for decades, and is today lying in the name of the Constitution. He said that Congress defeated Baba Saheb in the elections, did not allow him to be honoured by Bharat Ratna award and imposed emergency in the country. He said that celebrating Constitution Day started during his tenure. Baba Saheb's Panch Pran were also developed in the past years in his tenure. After the Barmer Public meeting, Mr. Modi held his first road show in the state at Dausa. The road show started from Gandhi Tiraha in Dausa at around 5.15 pm and ended at Gupteshwar Circle.

**MSINGHAL::JAIRAJ SSP-I 12.04.2024**

**AMIT SHAH - ELECTION CAMPAIGNING**

Senior leader of the BJP and Union Home Minister Amit Shah today called upon the voters to eradicate the DMK and AIADMK out of Tamilnadu. Garnering votes for the BJP candidates in Madurai during a road show, he said that Mr. Modi always had the objective of growth and development. He said that people of Tamil Nadu are eager to vote for BJP because the NDA Government was always promoting the ancient Tamil language at a global level.

**<><><>JOY/CHENNAI/MAIL/2029 HRS.**

**MSINGHAL SSP-I 12.04.2024**

**PREZ-MSG**

President Droupadi Murmu has extended greetings to the nation on the eve of Vaisakhi, Vishu, Bishub, Bahag Bihu, Poila Boishakh, Vaishakhadi and Puthandu today. These festivals will be celebrated on the 13th and 14th of this month. In her message, the president expressed gratitude

towards the hard work of the farmersacross the country. The president also wished that these festivals bringprosperity and peace in everyone's life.

Vice President Jagdeep Dhankar also greeted the nation on these occasions. Mr. Dhankar desired to recommit the spirit of unity in diversity that defines the civilisational ethos of Bharat. He said, these festivals are celebrated with unique names and traditions across the nation that weave a beautiful tapestry of the country's rich culturalheritage.

**<><>PALLAVI/2030**

**MSINGHAL::JAIRAJ SSP-I 12.04.2024**

**STALIN - ELECTION CAMPAIGNING**

Tamil Nadu Chief Minister Stalin has said that this is a second freedom war between ideologies. In his address at the campaign at Coimbatore, he criticised BJP for targeting Congress for dynastic rule or corruption. Stalin blamed BJP for being inactive for the past ten years. He said that Mr. Modi had made corruption legal by writing off big loans for industrialists and became silent when CAG spoke about the 7 lakh crore rupees scam, and the Supreme Court spoke about electoral bonds.

**<><><>JOY/CHENNAI/MAIL/2029 HRS.**

**MSINGHAL::JAIRAJ SSP-I 12.04.2024**

**REV RAHUL - ELECTION CAMPAIGNING**

Congress leader Rahul Gandhi has said that the NDA Government is centering only around certain rich industrialists who are given contracts in all the sectors. In a public meeting at Tirunelveli today, he canvassed for the candidates at the Southern part of Tamil Nadu. Rahul blamed BJP for threatening the Opposition parties by deploying the ED, CBI and IT. He said that Congress has been targeted and its bank accounts freezed for reasons unknown just before the elections. He said that unemployment has become a challenge over the past ten years when the BJP Government decided not to attend to the issue.

**Mr Gandhi said that he was targeted because he brought up certain issues in Parliament and was thrown out of the Parliament. He promised that the primary problem of unemployment will be solved and 30 lakh youth will get jobs when his perty comes to power.**

**<><><>JOY/CHENNAI/MAIL/2040 HRS.**

**S N DAS::KR TSP-II 12.04.2024**

**US-ISRAEL-IRAN**

US President Joe Biden said that he expects Iran to attack Israel sooner than later as fears grow of Iranian retaliation over an air strike that killed top commanders early this month. The US has been on high alert for a significant Iranian retaliatory attack on Israel in recent days as fears grow of a wider regional war. President Biden said that US is devoted to the defence of Israel and Iran will not succeed. The US and several other countries, including Britain and France, issued new travel guidelines for government employees in Israel as the Iranian threat loomed. Meanwhile, Hezbollah launched dozens of rockets from Lebanon towards Israel. An Israel Defense Forces (IDF) spokesman said around 40 missiles and two explosive drones had been fired. No casualties were reported and there were no indications of involvement from other actors.

**<><>VARIOUS SOURCES/0225 HRS**

**S N DAS::KR TSP-I 12.04.2024**
**CONGRESS CAMPAIGN-VIDARBHA**

The campaigning for the first phase of the Lok Sabha elections is going on in full swing and the public meetings of the senior leaders of the Congress party have also started. Congress leader Rahul Gandhi will campaign for Mahavikas Aghadi candidate Dr. Prashant Yadavrao Padole in Bhandara-Gondia Lok Sabha Constituency tomorrow. Congress Party National President Mallikarjun Kharge is going to address a public meeting at Chhambal Chowk in Nagpur on Sunday. In the first phase of elections, the five Lok Sabha constituencies of Vidarbha namely Nagpur, Ramtek, Bhandara-Godia, Gadchiroli-Chimur and Chandrapur will go to polls on April 19th. In all these constituencies, Congress and Mahavikas Aghadi have taken the lead in campaigning. Besides holding public meetings, rallies, chowk sabha, Congress State President Nana Patole, Legislature Congress Party leader Balasaheb Thorat, Leader of Opposition Vijay Wadettiwar, former Minister Sunil Kedar along with senior leaders of the party are also emphasizing on going door-to-door to meet the voters.

**<><><> C PRARTHANA/SWEETY/MUMBAI/MAIL/0010 HRS**

**MSINGHAL SSP-I 12.04.2024**
**UGC-CUET RESULTS**

University Grants Commission will announce the results for the Common University Entrance Test for Post Graduate programme tonight. In a social media post, UGC Chairman M Jagadesh Kumar said that NTA is working to announce the CUET-PG results by tonight. These scores will be used for admission to various PG programmes at several Universities across the country.

**<><>PALLAVI/1918**

**MEA - MYANMAR**

External Affairs Ministry today said the security situation in Myanmar remains precarious and deteriorating, especially in Rakhine state. Briefing media in New Delhi this afternoon, Ministry spokesperson Randhir Jaiswal said Indians who are travelling to Myanmar should observe proper safety protocols. He also said that Ministry has reloacted its staff from the Sittwe Consulate to Yangon. On upcoming Ukraine peace conference being hosted by Switzerland, Mr Jaiswal said India encourages negotiated settlement of Russia-Ukraine conflict through dialogue and diplomacy.

Replying to a question on spate of attacks on Indian students in the US, the spokesperson said the incidents are very unfortunate. He said that the death of two students is under investigation, and the Consulate has reached out and they have extended all possible help. Mr Jaiswal said Indian Consulate and Mission in the United States have strengthened their student outreach.

**MEA ADVISORY**

External Affairs Ministry has issued a travel advisory asking Indians not to travel to Iran or Israel till further notice in view of the prevailing situation in the region. All those who are currently residing in Iran or Israel have been requested to get in touch with Indian Embassies there and register themselves. They have also been requested to observe utmost precautions about their safety and restrict their movements to the minimum.

**NIA-ARREST**

National Investigation Agency - NIA today arrested two wanted persons - Mossavir Hossain Sajib and Abdul Matheen Ahmed Taahaa, in connection with Rameswaram Cafe bomb blast from Contai of East Medinipur district of West Bengal. NIA has informed that this arrest was made with the help of Kolkata police and state police. The blast had occured on 1st March in Bengaluru. The two will be produced before special NIA court today in Kolkata. NIA had arrested one Mozammer Sharif in this case earlier. The agency got the names of the two from him. Award of ten lakh rupees was announced on the two suspects.

**IPL**

In IPL Cricket, Delhi Capitals defeated Lucknow Super Giants by 6 wickets in Lucknow last night. Today, Punjab Kings will take on Rajasthan Royals in Mohali at 7.30 PM.